కర్నూలు | నంద్యాల
వార్త
16 మార్చి , 2024 శనివారం పేజీలు 4

# ప్రతిఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి : టీజీ భరత్

**కర్నూలు న్యూసిటి, మార్చి 15, ప్రభాతవార్తః**
వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తనకు ఓటు వేసి గెలిపించాలని కర్నూలు తెలుగుదేశం పార్టీ టీజీ భరత్ కర్నూలు ప్రజలను కోరారు. నగరంలోని 44వ వార్డు సీతారం నగర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ చేరికల కార్యక్రమంలో వైసీపీకి చెందిన యువకులు సుబ్బు, షణ్ముక్, సాయి, నవీన్, ప్రదీప్‌లు టిడిపి నాయకులు దేవా, మనోజ్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వీరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీభరత్ మాట్లాడుతూ ఈప్రాంతంలో ఓటింగ్ శాతం చాల తక్కువగా నమోదు అవుతుందని తెలిపారు. ప్రతిఒక్కరు ఓటు వేసి తరువాత సమస్యల పట్ల నాయకులను నిలదీయాలన్నారు. పార్టీ క్యాడర్ మొత్తం ప్రజలతో మాట్లాడి చైతన్యం తీసుకురావాలని సూచించారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఉంటాయ న్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడన్నారు. తనను గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజలకు సేవచేస్తానని తెలిపారు. ఒక్క కియా పరిశ్రమ అనంతపురం రూపురేఖలు మార్చింద న్నారు. అలాంటి పెద్ద పెద్ద పరిశ్రమలు కర్నూ లుకు తీసుకువచ్చేందుకు తాను కృషిచేస్తానని యువతకు ఆయన హామి ఇచ్చారు. తాను రూపొందించిన 6 గ్యారేంటీలు ఐదేళ్ళల్లో పూర్తిచేసి కర్నూలు అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు హరిబాబు, రమేష్, శ్రీదర్, ప్రభాకర్, కృష్ణవేణి, జ్యోతి, సుబ్రమణ్యం, సురేంద్ర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.
టీజీ భరత్ సేవా కార్యక్రమాలు అందరికి ఆదర్శంః టీజీ భరత్ చేసే సేవా కార్యక్రమాలు తమకు ఎంతో ఆదర్శమని పార్టీలో చేరిన యువకుడు సుబ్బు చెప్పారు. రాజకీయంగా ఎలాంటి అధికారిక పదవి లేకపోయినా ప్రజలకు ఏదోవిధంగా సేవ చేస్తున్నారన్నారు. పదవి ఉంటే కర్నూలు ఎంతో అభివృద్ధి చేస్తారన్న నమ్మకం తమకుందని తెలిపారు. కర్నూలు అభివృద్ధిలో తాము కూడ భాగస్వామ్యం అవుతామన్నారు.

# మంత్రాలయం టిడిపిలో.. చల్లారని మంటలు..!

- బైర్లుకాల్చి టిడిపి నేతల నిరసన
- ప్రస్తుత టిడిపి అభ్యర్థికి సహకరించేదిలేదు
- టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలి
- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి

**మంత్రాలయం,మార్చి 15,ప్రభాతవార్త:**
మంత్రాలయం నియోజకవర్గం టిడిపి పార్టీలో ఎంఎల్ఏ టికెట్ మంటలు చల్లారడం లేదు.గత 10 సం.లుగా పార్టీని అంటిపెట్టుకొని నాయకులను,కార్యకర్తలను కాపాడుకున్న టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డికి కాకుండా బిసినేత అయిన మాధవరం రాఘవేంద్రరెడ్డికి టిడిపి టికెట్ కేటాయించడంతో వరుసగా రెండవరోజు అయిన శుక్రవారం మంత్రాయలంలో టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు,నాయకులు,కార్యకర్తలు నిరసన చేపట్టారు.స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి నాయకులు బైఠాయించి,బైర్లుకాల్చి పెద్దఎత్తున నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ మూడు నెలల క్రితం వైసిపి నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్న రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఇవ్వడం చాలా దారుణమన్నారు.కార్యకర్తలు,నాయకులు నాకు అండగా ఉన్నంతవరకు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు.నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.చంద్రబాబు టికెట్ విషయంలో పునరాలోచన చేసి మనకు టికెట్ ఇస్తే గెలిపించే బాధ్యత మీదేనని కార్యకర్తలకు తెలిపారు.ప్రస్తుత టిడిపి అభ్యర్థికి సహకరించేది లేదని సెలవిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,నరవ రమాకాంత్‌రెడ్డి,అడివప్పగౌడు,చెన్నబసప్ప,మంత్రాలయం కన్వీనర్ పన్నగ వెంకటేష్,మల్లికార్జునరెడ్డి,హనుమంతు,ఎల్లారెడ్డి,సుధీర్‌రెడ్డి,చావడి వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**"విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది.. మరో రెండు రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.. ప్రతి విద్యార్తికి పదో తరగతి అత్యంత కీలకం.. దీంతో పదో తరగతి చదివే ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు అడుగులు వేస్తుంటారు.. అంతేకాక పదో తరగతి విద్యార్థులు అనుమానాలు పక్కన పెట్టి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుని ముందుకు సాగితే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.. నేను బాగానే కష్టపడి చదివాను తప్పకుండా మంచి మార్కులు సాధిస్తాను అనే ఆత్మ విశ్వాసాన్ని ముందుగా విద్యార్థులు ఏర్పర్చుకోవాలి.. ఆ ఆత్మ విశ్వాసమే విజయానికి తొలిమెట్టు అవుతుంది"..**



# ప్రణాళిక చదువు.. ప్రథమానికి నెలవు..!

- పది ఫలితం..భవితకు కీలకం..
- ప్రణాళికబద్ధంగా చదివితే ఉత్తమ ఉత్తీర్ణత శాతం..
- ఈ నెల 18 నుంచి ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు..

**కోసిగి, మార్చి 15, ప్రభాతవార్త**
ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి మార్చి 30వ తేది వరకు జరుగనున్నాయి..
జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల హడావుడి మొదలైంది..దీనిపై విద్యశాఖ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.. ప్రభుత్వ పాఠశాలల్లో పది చదివే విద్యార్థి ఉత్తీర్ణుడు కావటమే కాక ఉత్తీర్ణత శాతం సాధించే దిశగా జిల్లా స్థాయిలో ప్రణాళికను రూపొందించారు.. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టళ్లలో, రెసిడెన్సియల్ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు..అన్ని పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళికలు చేపట్టారు.. ఇందు కోసం సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో, ట్యూటర్లతో పాటు హెచ్ఎంలు ప్రత్యేక బోధన చేసారు..వీరితో పాటు ప్రత్యేక విద్యా విషయ నిపుణులతో అవగాహన కల్పించారు.. విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పదో తరగతి ఫలితాలు తొలిమెట్టు అని అందుకు తగిన విధంగా శ్రమించి పరీక్షలకు సన్నద్ధం కావాల్సి ఉంటుంది.. విద్యార్థుల ఉన్నత చదువులకు పదో తరగతి ఫలితాలు ఎంతో కీలకం.. ప్రస్తుతం విద్యా సంవత్సరంలో

• వివరాలు 2లో

## శ్రీశ్రీ మహత్మ బడేసాహెబ్ స్వామికి నాయకుల ప్రత్యేక ప్రార్థనలు

**గోనెగండ్ల మార్చి 15 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహత్మ బడేసాహెబ్ స్వామి వారి జీవ సమాధిని శుక్రవారం స్వామి వారి గంధం సందర్భంగా సందర్శించిన మాజీ ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి తో పాటు అడ్వకేట చంద్రశేఖర్,బేతాళ బడేసాహెబ్, రామాంజినేయులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.స్వామి వారికి మొక్కులు చెల్లించారు.అనంతరం స్వామి వారి ఫిఠాధిపతులు శాలువ కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.అలాగే కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డితో పాటు గోనెగండ్ల మండల యూత్ అధ్యక్షుడు టి.బందెనవాజ్,దొరబాబులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొక్కలు తీర్చుకున్నారు.

## ఘనంగా ఓబులేశ్వర స్వామి రథోత్సవం

**ఆస్పరి,మార్చి 15,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తొగలగల్లు గ్రామంలో భూనీల ఓబులేశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూజారులు వీరనరసింహయ్య స్వామి, లక్ష్మీనరసింహస్వామి, సత్య నారాయణ స్వామి,చెన్నకేశవస్వామిలు ఓబులేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం బుక్కుపిండిసేవ, నుగ్గులాట, వసంతోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజినేయ, గ్రామ పెద్దలు ఈరన్న ఆచారి, అహోబిలం, మాజీ సర్పంచ్ కృష్ణ, సుదర్శన్, చిట్టెన్న, జగన్నాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పోలీసులు సస్పెండ్..!

## : ఉత్తర్వులు జారీ చేసిన డిఐజి సిహెచ్ విజయ రావు

**కర్నూలు, మార్చి 15, ప్రభాతవార్త :**
విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన ముగ్గురు పోలీసులను డీఐజీ సస్పెండ్ చేశారు. పోలీసుస్టేషన్లను ఆశ్రయించే బాధిత ఫిర్యాదిదారుల సమస్యలపై సత్వరమే స్పందించాలనా ఆయన సూచించారు. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల పట్ల అలసత్వం, క్రమశిక్షణ పాటించని ముగ్గురు పోలీసులను కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అవుకు పోలీస్ స్టేషన్ పని చేస్తున్న ఎఎస్సై ఎన్.వి.ఎల్ సుబ్రమణ్యం, కానిస్టేబుల్ హెచ్. నందునాయక్‌లపై సస్పెన్షన్ వేటు వేశారు. ఒక మహిళ అవుకు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించి తన భర్త తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని తన భర్తను పోలీసుస్టేషన్ కు పిలిపించి విచారించాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే పోలీసులు ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకోలేదు. ఫలితంగా ఆమె హత్యకు గురైంది. అదే విధంగా ఆలూరు పోలీసు స్టేషన్‌లో సని చేస్తున్న ఏఎస్సై ఎమ్.తిరుపాల్ నాయక్‌ను సస్పెండ్ చేశారు. తిరుపాల్ నాయక్ మరియు అతని కుటుంబ సబ్యులు ఏడు నెలల గర్భవతి అయిన తమ కోడలిని పెళ్లయిన సంవత్సరం లోపే అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా వేధించడంతో ఆమె ఆత్మహత్య చేసుకుంది. తిరుపాల్ నాయక్ కోడలు ఆత్మహత్య విషయంపై కర్నూలు త్రీ టౌన్ పోలీసుస్టేషన్ లో ఎఎస్సై తిరుపాల్ నాయక్ పై కేసు నమోదు చేయబడింది. కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఇచ్చిన నివేదికల ఆధారంగా డిఐజి సిహెచ్. విజయరావు ఈ ముగ్గురు పోలీసులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరైనా పోలీసులు విధుల పట్ల అలసత్వం వహించి , క్రమశిక్షణ ను ఉల్లంఘిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సంధర్భంగా డిఐజి హెచ్చరించారు.

# భరత్‌కు.. బ్రహ్మరథం..!

- : కర్నూలు అభివృద్ధి టీజీ మార్క్
- : ప్రతి వార్డులో పెరుగుతున్న ప్రజాభిమానం
- : అసెంబ్లీ ఎన్నికల బరిలో గెలుపుపై పెరుగుతున్న ధీమా

**కర్నూలు నగర అభివృద్ధి అంటే టీజీ వెంకటేష్ ఎమ్మెల్యేగా గెలవకముందు.. గెలిచిన తర్వాత అని చెప్పవచ్చు. నిస్వార్థ రాజకీయాలతో కర్నూలు నగర అభివృద్ధికి బాటలు వేసింది టీజీ కుటుంబం. ఆ కుటుంబం నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి టీజీ భరత్‌కు కర్నూలు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో కర్నూలు నగరం అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడికక్కడ కమిషన్లతో వెనుకబడిందని కొందరు కార్పొరేటర్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇది కార్పొరేటర్ల మాటే కాదని.. ప్రజల మాట కూడా అని చెప్పాల్సిన అవసరం లేదు. ఇలాంటి పరిస్థితులలో టీజీ భరత్ ఎమ్మెల్యేగా గెలిస్తేనే కర్నూలు నగరానికి అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజాభిప్రాయం.**

**కర్నూలు, మార్చి 15, ప్రభాతవార్త :**
టీజీ భరత్ రాజకీయ నాయకుడిగానే కాక నిస్వార్థ ప్రజాసేవకుడిగా ప్రజలకు సుపరిచితుడు. గత ఎన్నికలలో అనుకోని పరిస్థితుల్లో ఆయన ఓడిపోయినప్పటికీ... ఐదేళ్లు ప్రజల్లోనే ఉన్నారు. ప్రజాసేవలోనే ఉంటూ ప్రజలకు కావలసిన సహాయం అందిస్తున్నారు. సాధారణంగా ఎన్నికలలో ఓడిపోయిన అభ్యర్థులు మళ్లీ ఎన్నికలు వచ్చేవరకు ప్రజలతో నామమాత్రంగానే టచ్‌లో ఉంటారు. కానీ భరత్ మాత్రం ఐదేళ్లు పూర్తిస్థాయిలో ప్రజలతోనే ఉన్నారు. టీజీ భరత్ హామీలు ఇవ్వడమే కాకుండా ఎప్పుడు లేనివిధంగా జాబ్ మేల స్వంత నిధులతో ఎర్పాటు చేసి 400 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. అంతేగాక వారి సొంత ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజాభిమానం సొంతం చేసుకున్నారు. ప్రజల విషయం లోనే కాక పాలన విషయంలోనే అధికార వైసీపీ తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ తమ పార్టీ కార్యకర్తలు, కార్యకర్తలతో ప్రబుత్వాన్ని నిలదీస్తూ వచ్చారు. దీంతో భరత్ మాటల మనిషే కాదు. చేతల మనిషి అని ప్రజలలో నమ్మకం కుదిరింది. మాట ఇస్తే నిలబెట్టుకుంటాడనే భావన ఏర్పడింది. కర్నూలు

2లో

# రాజకీయం.. ఓ బాధ్యత..!

- : రాజకీయం చేయాలి...కాని దాని పరామార్థం తెలిసిండాలి
- : ప్రజలకు 'ఒక సేవకుడు' అని ప్రజలు గుర్తించేలా ఉండాలి
- : పైరవీలు, వర్గవైషమ్యాలు, పెత్తనాలపట్ల దూరం వుండాలి
- : 35ఏళ్ళ రాజకీయప్రయాణంలో 30ఏళ్ళు ప్రతిపక్షంలోనే...
- : 'అభివృద్ధి యజ్ఞం' భాగస్వాములకు బుగ్గన కృతజ్ఞతలు

2లో

**డోన్, మార్చి 15, ప్రభాతవార్త**
పాలిటిక్స్‌కు రాష్ట్ర మంత్రి బుగ్గన కొత్తబాష్యం చెప్పారు. రాజకీయాలంటే పైరవీలో...పెత్తనాలో...వర్గాలను పెంచి పోషించడాలో కాదని...రాజకీయం అంటే ఒక 'ప్రజాసేవ' అన్నది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రజలు ఎన్నుకున్నది ఒక నాయకుడిగా చెలామణి కావడానికి కాదని వారికి సేవకుడిలా ఉండేందుకు అన్న అర్థం వచ్చేలా రాజకీయాలపట్ల ప్రతి ఒక్కరూ మార్పు చెందాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిని ఏవిదంగా అంకిత బావంతో స్వీకరించి పనిచేస్తారో రాజకీయ నాయకుడు కూడా ఉద్యోగిలాగే బాద్యతతో సేవ చేయాలన్నారు. రాజకీయాల్లోకి రావాలన్న ఉత్సుకతను నేటి యువతరం కనబర్చాలని అయితే రాజకీయాల్లోకి వచ్చేముందు మారుతున్న ప్రస్తుత కాలంలో రాజకీయాలపట్ల జనంలో ఉన్న అభిప్రాయాన్ని కాదని భిన్నంగా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. 'పొలిటికల్ లీడర్' అంటే కొత్త అర్థం వచ్చేలా సేవకుడు మాత్రమేనని ఈ మార్పును కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే యువతరంతోపాటు ప్రజలుకూడా బావించాలన్నారు. ఒక నిబద్ధతతో జనం కోసం చేసే ఒక బృహత్తరమైన గురతర బాద్యత రాజకీయం అని ఆయన స్పష్టంచేసారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్ళపాటు తాను డోన్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి యజ్ఞంలో పాలుపంచుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి కృతజ్ఞతలు తెలిపే ఉద్దేశ్యంతో పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో 'థ్యాంక్స్ టు అఫీషియల్స్' కార్యక్రమాన్ని మంత్రి బుగ్గన ఆద్వర్యంలో శుక్రవారం.

## కైప గ్రామంలో రైతు భరోసా కేంద్రం సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపి పోచా

**బనగానపల్లె,మార్చి15,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కైప గ్రామం లో రూ.33.94లక్షలతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్ర భవనం మరియు సీసీ రోడ్డును బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మనంద రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,నంద్యాల ఎంపి పోచా బ్రహ్మ నందరెడ్డిలకు గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని చెప్పారు.కరోనా కష్టకాలంలో సైతం రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రూ.22.94లక్షలతో రైతుభరోసా కేంద్ర నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.అలాగే బ్రిడ్జి తిమ్మయ్య స్వామి వద్ద రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బనగానపల్లె నియోజకవర్గ తోడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, కైప గ్రామ వైసీపీ నాయకులు మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, సాధుల రమణారెడ్డి, సత్య నారాయణరెడ్డి, సుబ్బరామి రెడ్డి,ప్రతాప్ యాదవ్, సుబ్బలక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, కాశిరెడ్డి, సుబ్బరామయ్య, సుదర్శన రెడ్డి, శివరంగయ్య,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మరిశాలివాహనులకు తెలుగు దేశం అండగా నిస్తుంది-ఫరూక్

**నంద్యాల, మార్చి15, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో ఉన్న కుమ్మరి శాలివాహనులకు తెలుగు దేశంపార్టి అండగా నిలుస్తుందని మాజీ మంత్రి నంద్యాల తెలుగు దేశం పార్టి అభ్యర్థియన్‌యండిఫరూక్ అన్నారు. శుక్రవారము కుమ్మరి శాలివాహన జిల్లా అద క్షులరాలు శ్రీదేవి అద్వర్యంలో పెద్దఎత్తు, తెలుగు దేశం పార్టి సీనియర్ లీడరు ఫరూక్, లాయరు తులశిరెడ్డి సమక్షంలో పార్టిలో చేరారు. ఈసందర్భముగాఈ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి కుమ్మరి శాలివాహనులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మా ప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనే వారికి ప్రత్యేక రాయితీ ఇప్పిస్తామని చెప్పారు. ఈసందర్భముగ కుమ్మరి శ్రీదేవి మాట్లాడుతూ మా శక్తి వంచన లేకుండా ఫరూక్ సారు గెలుపు కొరకు కష్టపడి గెలిపిస్తామని చెప్పారు. బిసలకున్యాయం జరుగాలంటే ఒక్కతెలుగుదేశం పార్టితోనే సాధ్యమని చెప్పారు.ఈ నమ్మకాని శానివాహనులు గుర్తుపెట్టుకోవాలని చెప్పారు.ఈకార్యక్రమంలో కులపెద్దలు బండలగురునాద్, నాగభూషణము,చింతకుంట్ల నాగిశెట్టి, వెంకటసుబ్బయ్యపెద్దకొట్టాల త్యేజ, పులిమద్ది నారాయణ, రంగస్వామి,పొన్నాపురము జగదీష్ కాంట్రాక్టరు చిన్న, శ్రీనివాసులు, పొన్నాపురము ప్రబాకరుచంద్ర, పుల్లయ్య, నారాయణ, దస్తగిరిరమణ, రమేష్ రాముమాదవ, నాగన్న సుబ్బయ్య, మిగలా కులపెద్దలు చేరారు.

# ప్రణాళిక చదువు..ప్రథమానికి నెలవు..!

(మొదటి పేజీ తరువాయి ) : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్తు, ఎయిడెడ్, ప్రైవేట్, ఆదర్శ, రెసిడెన్సీ, సాంఘీక సంక్షేమ, గిరిజన పాఠశాలలు సుమారు 985 దాకా ఉన్నాయి..ఇందులో దాదాపు 70వేల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారు..

**పది పరీక్షలకు మార్గ దర్శకాలు:**

పదో తరగతి పరీక్షల్లో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని, వీటి నిర్వహణకు సంబందించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేసింది.. బయోమెట్రిక్ విధానం కూడా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఒక పరీక్ష కేంద్రానికి కేటాయించిన ఇన్విజిలేటర్లను మూడు రోజుల కంటే ఎక్కువగా ఆ కేంద్రంలో ఉంచరు. మరో కేంద్రంలో విధులు కేటాయిస్తారు..

**సబ్జెక్ట్ టీచర్లు దూరం:**

ప్రభుత్వ, రెసిడెన్సియల్, ఆదర్శ, మునిసిపల్, యూపి, ఎయిడెడ్ యూపీ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు, భాషా ఉపాధ్యాయుల సేవలను ఈ పరీక్షలకు వినియోగించుకోరాదని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసారు. సంబందింత సబ్జెక్టుల పరీక్షల జరిగే సమయంలో ఆయా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులను ఇన్విజిలేషన్ విధులకు అనుమతించరు. ఇన్విజిలేషన్ విధులకు పీఈటీలు, క్రాఫ్ట్ టీచర్లు, డ్రాయింగ్, మ్యూజిక్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వీరి నియామకాలు పూర్తయిన తరువాత కూడా ఇన్విజిలేటర్ల కొరత ఉంటే ఎస్జీటీలకు ప్రాధాన్యం కల్పించాలని తెలిపారు. ఒకే పాఠశాలలో ఆరుగురు ఎస్జీటీలు విధులు నిర్వహిస్తుంటే వారిలో నలుగురిని ఇన్విజిలేషన్ విధులకు నియమించాలనే నిబంధన ఉంది. ఇద్దరు ఉంటే ఒకరిని నియమించాలని, సింగల్ టీచర్ ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి వెసులుబాటు కల్పించారు. సెల్ఫ్ సెంటర్లు ఉన్న కేంద్రాల్లో అదే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను, సీఎస్, డీవో, ఇన్విజిలేషన్, క్లర్క్ విధుల్లో నియమించకూడదని నిబంధనాలు తెలుపుతున్నాయి..

పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్లు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించే ముందు నామినల్ రోల్, ఫోటో హాజరు షీట్లలో ఉన్న వివరాలను తప్పక సరిచూసుకోవాలి. అలాగే ప్రతి కేంద్రంలో కూడా సిసీ కెమెరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. అలాగే యాక్ట్-25ను అమలు చేయడంతో పాటు పరీక్ష కేంద్రంలో స్క్వాడ్ వచ్చినపుడు విద్యార్థుల వద్ద చీటీలు దొరికినా, పక్కవారి పేపర్లలో చూసి రాస్తున్నా ఇన్విజిలేటర్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. డిపార్టుమెంట్, చీఫ్ సూపరింటెండెంట్‌ను కూడా భాగస్వాములను చేస్తారు.. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేఉసి కోర్టులో హాజరు పరుస్తారు. దీంతో వీరికి 6 నెలల నుంచి మూడు ఏళ్లు వరకు జైలు, రూ.5వేలు నుంచి రూ.లక్ష వరకు జరిమాన విధించే అవకాశం ఉంది..

**పదిలంగా పరీక్షలను రాయండి:**

పదో తరగతి విద్యార్థి, వారి తల్లిదండ్రులు పాటించాల్సిన సూచనలను విద్యాధికారులు ఇలా తెలియజేస్తున్నారు..

**విద్యార్థులు చేయాల్సినవి ఇవీ:**

పరీక్ష కేంద్రం ఎక్కడో ముందురోజే వెళ్లి చూసుకోవాలి..పరీక్ష రోజున ఉదయం 8.30గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.. రైటింగ్ ప్యాడ్‌లు తీసుకెళ్లాలి..సరిపడా పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు స్కేలు వగైరా మీతోపాటు పరీక్ష హాలులోకి తీసుకెళ్లవచ్చు..

మీకు కెటాయించిన స్థానంలోనే ఉదయం 9 గంటలకు కూర్చోవాలి.. ఇన్విజిలేటర్ మీకు మెయిన్ ఆన్సర్ బుక్‌కి జతపరిచి ఇచ్చిన ఓఎంఆర్ షీట్ మీదే అని ధ్రువీకరించుకున్న తరువాతే పరీక్ష రాయడం మొదలు పెట్టాలి..

అడిషనల్ అన్సర్‌షీట్లు, గ్రాఫ్, బిట్ పేపర్లను మెయిన్ ఆన్సర్‌షీటుకు జతచేసి దారంతో గట్టిగా కట్టాలి.. అయితే దారం కట్టేటప్పుడు దానిని పేపర్‌కు బిగించి కట్టకండా పేపర్‌ను తిప్పుకునే సౌలభ్యం ఉండేలా కొద్దిగా వదులుగా ఉండేటట్లు చేసి పీటముడి వేయాలి..

విద్యార్థులు పరీక్ష హాల్‌లో చేయకూడని పనులు:- సెల్‌ఫోన్‌లు, కాలిక్యులేటర్లు, ట్యాబ్‌లు తదితర ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకోని వెళ్లరాదు..

హాల్‌టికెట్ తప్ప వేరే ఏ విధమైన కాగితాలను వెంట తీసుకువెళ్లరాదు..

ఎట్టి పరిస్థితుల్లో అన్సర్ స్క్రిప్ట్‌లను పరీక్ష కేంద్రం నుంచి బయటకు తీసుకెళ్లరాదు..

విద్యార్థి పేరు, సంతకం ఇంకా ఏ విధమైన గుర్తింపు చిహ్నాలు, స్లోగన్లు, ఆన్సర్‌షీట్లలో రాయరాదు..

పరీక్ష హాల్లో పక్కవారితో మాట్లాడడం, మాల్ ప్రాక్టిసుకు పాల్పడడం చేయరాదు..

## భరత్‌కు.. బ్రహ్మరథం..!

(మొదటి పేజీ తరువాయి ) : చరిత్రలో నిస్వార్థ రాజకీయ నాయకుడిగా పేరు ఉన్న టీజీ వెంకటేష్ తర్వాత ఆయన కుమారుడు అదే విధమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. తాజా ఎన్నికల నేపథ్యంలో కర్నూలు నగరంలోని వాడవాడలో టీజీ భరత్ పర్యటిస్తున్నారు. ఎక్కడికక్కడ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తున్నారు. కొన్ని సమస్యలను తాను గెలిచిన వెంటనే పరిష్కరిస్తా అని హామీ ఇస్తున్నారు. నగరాభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళి కతో పనిచేస్తానని హామీ ఇస్తు న్నారు. అదే క్రమంలో తెలుగుదేశం పార్టీ తరపున ఇస్తున్న హామీలు సైతం ప్రజలను బాగా ఆకర్షిస్తు న్నాయి. ఈ నేపథ్యంలో టీజీ భరత్‌కు ప్రజాధరణబాగా పెరిగింది. అయితే అదే క్రమంలో టీజీ భరత్ అభిమానులు, కార్యకర్తలు స్థానిక నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారంపై చర్చిస్తున్నారు, ఆ యొక్క సమస్యలను భరత్ దృష్టికి తీసుకెళ్లి స్పష్టమైన హామీలు ప్రజలకు ఇప్పిస్తున్నారు. ఇదే క్రమంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కీలకంగా ఉన్న మైనార్టీ ఓట్ల విషయంలో టీజీ కుటుంబానికి బలమైన మద్దతు ఉంది. టీజీ కుటుంబం అధికారంలో ఉన్న లేకపోయినా మైనార్టీల సమస్యల పట్ల ఎప్పుడు స్పందిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. అంతేగాక మైనార్టీలలో కొందరు టీజీ కుటుంబాన్ని సొంత కుటుంబం లాగా భావిస్తారు. ఆ నేపథ్యంలో మైనార్టీలు ప్రస్తుత ఎన్నికల సమయంలో టీజీ భరత్‌కు అండగా ఉంటూ ఎన్నికల పనులలో సహకరిస్తున్నారు. కర్నూలు నగరంలోని ముస్లిం మైనార్టీలతోపాటు క్రైస్తవ మైనార్టీలు కూడా టీజీ భరత్ గెలుపును కాంక్షిస్తున్నారు. ఇక ఇతర వర్గాలలో చాలామంది ఆ కుటుంబానికి శాశ్వత ఓట్ బ్యాంక్. అందులో సందేహం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎన్నికలలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో టీజీ భరత్ విజయకేతనం ఎగురవేస్తాడని అభిమానులు చెబుతున్నారు.

## సీఏఏను వ్యతిరేకించండి

**నంద్యాల, 15 మార్చి, ప్రభాతవార్త:** కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తీసుకొస్తున్న సీఏఏను దేశ భవిష్యత్తును కోరుకునే వాళ్లందరూ వ్యతిరేకించాలని సీపీఎం, సీపీఐ, వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ 2019లో సీఏఏను అమలు చేయాలని చూసిందని దేశవ్యాప్తంగా వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గిందని పేర్కొన్నారు. తిరిగి ఎన్నికలు సమీపిస్తున్న వేళ భాజపా ప్రభుత్వం సీఏఏను తెరపైకి తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. దేశంలోని లౌకికవాదులందరూ దీన్ని వ్యతిరేకించాలని, నంద్యాలలో వామపక్ష రాజకీయ పార్టీలు, ఇతర రాజకీయపార్టీలతో కలిసి సీఏఏకు వ్యతిరేకంగా ఈనెల 17వ తేది ఆదివారం సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సెమినార్‌కు పెద్దఎత్తున లౌకిక వాదులందరూ హాజరై జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీపీఎం నాయకులు టి.రమేష్‌కుమార్, కె.ప్రసాద్, కె.మహమ్మద్ గౌస్, పుల్లా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల శంఖారావం కిట్ల పంపిణీ

**నంద్యాల, 15 మార్చి, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల శంఖారావం కిట్లను శుక్రవారం నంద్యాలలోని వైఎస్ఆర్ నగర్‌లో పంపిణీ చేశారు. నంద్యాల పట్టణం 38వ వార్డు పరిధిలోని వైఎస్ఆర్.నగర్‌లో తెదేపా వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఇంటింటికి వెళ్లి శంఖారావం కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ ఆదేశాల మేరకు ఇంటింటి కి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ గురించి ప్రజలకు వివరించామని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వం నుండి విముక్తి పొందాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించాలని, రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మహిళలకు చేయూత కేవలం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో 28, 30 బూత్ ఇంచార్జి తాటికొండ ఉమామహేశ్వరి, మునగాల రమేష్‌రెడ్డి, ఆళ్లకుంట్ల వడ్డె నాగేంద్ర, ఇమామ్ హుస్సేన్, విజయ్‌కుమార్, శంకర్ గురుప్రసాద్‌తో పాటు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్ధత వల్లే ఇంటి పట్టాల పంపిణీ చేయడంలేదు

**- కోర్టుకు వెళ్లింది బఫర్ జోన్ పరిధిలోకి వచ్చే 20ఎకరాల పైనే**

**- ఇది కాకుండా మిగిలిన భూమిని పేదలకు ఎందుకు ఇవ్వడంలేదు**

**- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్,మార్చి15, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయలేకపోవడం వైసీపీ ప్రభుత్వ అసమర్ధత వల్లనే జరిగిందని తాను ఎప్పుడు కూడా పేదలకు పంపిణీచేసే ఇళ్ల పట్టాల విషయంలో అడ్డుపడలేదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వెల్లడిం చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయకుండా కోర్టుకు వెళ్లి అడ్డుకున్నానని గురువారం జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన పై ఆరోపణలు చేయడం తగదన్నారు.ఇంటి పట్టాల విషయంలో తన అభ్యంతరాలను తెలుపుతూ కోర్టుకు వెళ్లినప్పుడు అవి సరిగాలేకపోతే కోర్టు తన పిటిషన్‌ను ఎలా స్వీకరిస్తుందని ఆయన సూటిగా ప్రశ్నించారు.ఈ అభ్యంతరాలను ప్రభుత్వం కోర్టులో నివృత్తి చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేయవచ్చుకదా అని ఆయన ప్రశ్నించారు.ఎస్సార్బీబీసీ కాలువ సమీపంలో బఫర్‌జోన్ పరిధిలో ఉన్న నివాసానికి యోగ్యంకాని ఇళ్ల స్థలాల విషయంలోనే తాను కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో 20ఎకరాలు బఫర్‌జోన్‌లో ఉందని దీన్ని మాత్రమే వదిలేసి మిగిలిన భూమిని పంపిణీ చేయవచ్చునని అయితే ఇంతవరకు దీని పై ప్రభుత్వం ఎందుకు జాప్యం చేసిందో అందులోని అంతర్యామేమిలో తెలపాలన్నారు.ఈ విషయాలను ప్రజలకు చెప్పకుండా కేవలం తాను కోర్టుకు వెళ్లి ఇంటి పట్టాలు పంపిణీ కాకుండా అడ్డుకుంటున్నానని దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.అలాగే జగన్‌మోహన్‌రెడ్డి నిజాలు తెలుసుకోకుండా బహిరంగ సభలో మాట్లాడడం సీఎం హోదా స్థాయిలో ఉన్న వ్యక్తికి తగదని బీసీ అన్నారు. నియోజకవర్గంలోని నాపరాతి పరిశ్రమలకు రాయల్టీ తగ్గించి గనుల కార్మికులకు ఉపాధి కల్పించింది తేదేపా ప్రభుత్వం అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్తిగా రాయల్టీ ఎత్తివేస్తామని చెప్పి ఇప్పుడు రాయల్టీని పెంచి నాపరాతి పరిశ్రమలు మూతపడేలా చేసిందని ఆయన ఆరోపించారు.దీంతో నాపరాతి కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.జగన్ తనను ధనవంతుడంటూ వ్యాఖ్యనించారని దేశంలోనే ధనిక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పేరుగాంచారన్న విషయం మరిచిపోయారా అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రశ్నించారు.ఈ విషయాలన్ని ప్రజలకు తెలుసునని మీరు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,అభిరుచి మద్దిలేటి,కోవెలకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి,అహమ్మద్ ఉస్సేన్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయం.. ఓ బాధ్యత..!

(మొదటి పేజీ తరువాయి ) : పెద్దఎత్తున నిర్వహించారు. ఈ మేరకు డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి, బేతంచెర్ల, డోన్ మండలాలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, క్రిందిస్థాయి ఉద్యోగులతోపాటు, ఇతర సిబ్బందితో మంత్రి సమావేశాన్ని నిర్వహించి 'థ్యాంక్స్' చెప్పారు. ఈ సందర్భంగా ఐదేళ్ళ తన అభివృద్ధి యజ్ఞంలో పాలపంచుకున్న ప్రతి ఉద్యోగి, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తకు తాను రుణపడి ఉంటానని చెప్పారు. అన్నింటికంటే ముఖ్యంగా తనకు సేవచేసే బాగ్యం కల్పించిన డోన్ నియోజకవర్గప్రజలకు ఎంతో రుణపడి ఉంటానన్నారు.30ఏళ్ళు ప్రతిపక్షంలో ఉన్నా...ఉద్యోగులకు కృతజ్ఞతలు సమావేశంలో బుగ్గన మాట్లాడుతూ తాను 92లో ఇంజనీరింగ్ విద్య పూర్తిచేసే సమయానికే రాజకీయాలపట్ల ఆసక్తిని కలిగివున్నానని దాదాపు 1990లోనే రాజకీయాలపట్ల మక్కువతో జనంతో మమేకమైనట్లు చెప్పారు. 90నుంచి 2019దాకా అంటే దాదాపు తన 35ఏళ్ళ రాజకీయ ప్రయాణంలో దాదాపు 30 సంవత్సరాలు ప్రతిపక్షంలోనే ఉన్నానని చెప్పారు. దేనికైనా ఏదో ఒకరోజు వస్తుందన్న సామెతను గుర్తుచేస్తూ మూడు దశాబ్దాలు అయినప్పటికి కూడా ఎక్కడా నిరుత్సాహపడలేదని ప్రజలతో మమేకమవుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూనే ఉన్నానన్నారు. అయితే అనుకున్నట్లు వైకాపా ప్రభుత్వం అధికారంలోకి 2019లో రావడంతో అందులో మనస్వామ్యం వుండటంతో ప్రజలకు ఈ ప్రాంత ప్రజలకు ఏదో చేయాలన్న తపన, అభివృద్ధి చూపించాలన్న తాపత్రయం ఉండేదన్నారు. వాటన్నింటికి రూపకల్పన చేసే క్రమంలో ఎంతోమంది తన అభవృద్ధి యజ్ఞంలో పాలుపంచుకున్నారని చెప్పారు. ఐదేళ్ళకాలంలో అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే కరోనా కాటువేసిందని రెండేళ్ళపాటు కరోనాతో యుద్ధంచేయగా కేవలం మిగిలిన మూడేళ్ళలోనే తాను అనుకున్న అభివృద్ధిని డోన్ ప్రజలకు చూపించానన్నారు. 30ఏళ్లు ప్రతిపక్షంలో వుండి ఏమిచేయాలని కసితోవున్న తనకు మూడేళ్ళలో ఏమి చేయాల్లో చేసి చూపించానని అంతే గుర్తింపుగా డోన్ ప్రజలుకూడా తాను చేసిన మంచి పనిని స్వీకరిస్తూ తనను ఆదరిస్తున్నందుకు ఎంతో సంతోషంగా వుందన్నారు. ఒక రాజకీయ నాయకుడిగా జనంనుంచి ఇంత మంచి సానుకూలత స్పందనకంటే ఏమి కోరుకుంటారన్నారు.

**యోగా కేంద్రం ప్రారంభం:** పట్టణంలోని కెవిఎస్ పార్స్‌లో ఏర్పాటుచేసిన యోగా కేంద్రాన్ని బుగ్గన ప్రారంభించారు. 40ఏళ్లుగా ఆరోగ్యం కోసం ఉచితంగా శిక్షణను అభ్యశిస్తున్న వారికి ఏ నాయకుడుకూడా ఆదరించి స్థలాన్ని కేటాయించలేదని అయితే బుగ్గన స్థలకేటాయింపుతోపాటు భవనాన్నికూడా నిర్మించి ఎవ్వడం మర్చిపోలేనిదని ప్రారంభోత్సవం సందర్భంగా యోగా గురూజీ పుల్లయ్య, సభ్యులు సాయిబాబా, సముద్రాల బాలు, గొంట్ల శేషఫణి, బచ్చు సురేష్, కాంట్రాక్టర్ కటిక మహేష్, మాజీ జడ్పీటిసి శైలజారెడ్డి, అడ్వకేట్ నాగభూషణంరెడ్డి, ఛైర్మన్ రాజేష , మల్లయ్య తదితరులు కొనియాడారు.సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం:కొత్తగా రెవిన్యూ క్వార్టర్స్‌వద్ద నిర్మించిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంతోపాటు, నారాయణ స్కూల్, శారదాకాన్వెంట్‌వద్ద వేసిన కొత్త తారురోడ్డు, ఆయా పార్క్‌ల్లో నిర్మించిన కేఫ్ సెంటర్స్‌ను బుగ్గన ప్రారంభించారు. మంత్రి బుగ్గనతోపాటు ఎంపి బ్రహ్మానందారెడ్డి, జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, ఆర్‌డిఓ, డిఎస్పీ, మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు టిఇ దినేష్‌గౌడ్, పోస్ట్ ప్రసాద్, ఆర్‌యి రాజవర్ధన్, మల్లికార్జునరెడ్డి, దారా ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, జనార్దన్, కుల్లాయి, ఆర్ట్ రమణ, అశోక్, సుమలత, సురేష్, పెద్దయ్య, మేకల విమల, మేకల నాగరాజు, యూత్ లీడర్స్ రంగస్వామి, మహేంద్రనాయుడు, తోపిరెడ్డి కృష్ణారెడ్డి, డీలర్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నాం

## స్థానికుడికే చంద్రబాబు టికెట్ ఇచ్చారు

**: కోట్ల రూపాయలు పెట్టి టికెట్ కొనాల్సిన పరిస్థితి టిడిపిలో లేదు...**

**: ఎంపీగా ఎవరి పేరు ప్రకటించినా .. గెలిపించాల్సిన బాధ్యత మనదే : మాండ్ర**

**నందికొట్కూరుటౌన్, మార్చి 15, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గంపై అవగాహన ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండే స్థానికుడైన గిత్తా జయసూర్యకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీ సీటు కేటాయించారని, ఇతర పార్టీల వలే తమ పార్టీలో ఎంఎల్ఏ టికెట్ కోసం కోట్ల రూపాయలు ముట్టజెప్పాల్సిన పరిస్థితి లేదని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా పార్టీ అధిష్ఠానం ఎవరి పేరు ప్రకటించినా గెలిపించాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఎస్సి నియోజకవర్గమైన నందికొట్కూరులో అసెంబ్లీ అభ్యర్థులుగా నారా చంద్రబాబునాయుడు స్థానికులకే అవకాశం కల్పిస్తున్నారన్నారు. గతంలో కూడా స్థానికుడైన బండి జయరాజ్‌కు టికెట్ కేటాయించారన్నారు. వైసీపీ పార్టీ అధిష్ఠానం మాత్రం ప్రతి ఎన్నికకు స్థానికేతరులను తెచ్చి రంగంలోకి దించుతుందన్నారు. పది, పదిహేను కోట్ల రూపాయలకు టికెట్ కొనుక్కునే పరిస్థితి టీడీపీలో ఎప్పటికీ ఉండదన్నారు. స్థానికులకు టికెట్ కేటాయిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. స్థానికేతరులకు టికెట్ కేటాయిస్తే ఎన్నికల అనంతరం వారు ఎక్కడ ఉంటారో కూడా నియోజకవర్గ ప్రజలకు తెలియడం లేదన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకున్నామన్నారు. తెదేపా సంక్షేమంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం సంక్షేమం పేరుతో బటన్ నొక్కేందుకే సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిమితమయ్యారన్నారు. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. వైసీపీ హయాంలో రైతులు, మహిళలు, యువతకు, బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఆ పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. టీడీపీ ఎంఎల్ఏ అభ్యర్థి గిత్తా జయసూర్య మాట్లాడుతూ అధికార వైసీపీలో దళితులను, దళిత ఓట్లను వాడుకుని కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. నియోజకవర్గానికి సంబంధం లేనివారు, కోట్ల రూపాయల డబ్బు సంపాదించే వ్యక్తులకు ఎంఎల్ఏ టికెట్ ఇప్పించుకుని, ఇక్కడికి రప్పించుకున్నారని ఆరోపించారు. సాధారణ కుటుంబం నుంచి, కింది స్థాయి నుంచి వచ్చిన తనకు నంద్యాల టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి డబ్బు ప్రస్తావనే లేకుండా టికెట్ ఇప్పించారన్నారు. మొదటి నుంచి మాండ్ర కుటుంబాన్ని నమ్ముకుని పని చేస్తున్నామని, ఇతర నాయకుల ఇళ్లకు ఎన్నడూ వెళ్లలేదన్నారు. మాండ్ర శివానందరెడ్డి మాట ఇచ్చారంటే తిరుగు ఉండదన్నారు. మాండ్ర నాయకత్వంలో టీడీపీ ప్రభుత్వంలో ముచ్చుమర్రి లిఫ్ట్‌ఇరిగేషన్‌తో పాటు, మల్యాల హంద్రినీవా దగ్గర రెండు తూములు ఏర్పాటు చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకున్న ఘనత టీడీపీదేనన్నారు. పుష్కరాల సమయంలో కోట్ల రూపాయల నిధులతో రహదారుల నిర్మాణం మాండ్ర ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాండ్ర సహకారంతో నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం గ్రూప్-1 నియామకాలపై జరిగిన అన్యాయాలకు నిరసనగా జిఓ కాపీలను టీడీపీ నాయకులు తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, గుండం రమణారెడ్డి, గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కరరెడ్డి, రామయ్య, మూర్తుజావలి, తిప్పారెడ్డి, బిజెపి నాయకుడు చల్లా దామోదరరెడ్డి, జనసేన నాయకుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేద ప్రజల సంక్షేమం వైకాపాకే సాధ్యం

**- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి**

**కోడుమూరు,మార్చి 15, ప్రభాతవార్త ః**

పేద ప్రజల సంక్షేమం వైకాపా ప్రభుత్వానికే సాధ్యమని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కోడుమూరులో ఆయా కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమానికి కోట్లాది రూపాయలను వ్యయం చేసి ప్రజలకు ఆదర్శంగా వైకాపా ప్రభుత్వం నిల్చిందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలన్నీ పరిష్కరించామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ కార్యక్రమాలు ఒక్క ఆంధ్రరాష్ట్రలంలో జరిగాయన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రారంభించి నేడు ప్రజలంతా వైకాపా ప్రభుత్వానికి బాసటగా నిలుస్తున్నారని, తమ పార్టీపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలతోనే వచ్చే ఎన్నికల్లో వైకాపా మళ్లీ వైకాపా గెలవడం ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీ అధికార దాహంతో తమ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా తమ పార్టీని ఎదుర్కొలేక తెలుగుదేశం పార్టీ పొత్తులతో ప్రజల మందుకు వస్తుందని, ఆ పొత్తులను వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా చిత్తు చేసి వైకాపాను గెలిపిస్తారని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్,కోడుమూరు జడ్పీటీసి సభ్యులు బరుసు రఘానాథ్‌రెడ్డి,కోడుమూరు సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి,మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్,కోడుమూరు వైసీపీ కన్వీనర్ బి.రమేష్‌నాయుడు,వైకాపా నాయకులు జీతూరి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్ పాలనకు చరమగీతం పాడబోతున్నారు

**- బిటి నాయుడు**

**కర్నూలు న్యూసిటి, మార్చి 15, ప్రభాతవార్తః** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి గెలుపుఖాయమని జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడబోతున్నారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు వెల్లడించారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఏబిసి, సి ఓటరు, న్యూస్18 మెగా ఒపినియన

## బాధితురాలికి వైఎస్సార్ బీమా కింద నగదు అందజేసిన సర్పంచ్

**మిడుతూరు, మార్చి15, ప్రభాతవార్త;** మండలంలోని కడుమూరు గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన ఇస్మాయిల్ కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదును శుక్రవారం వైఎస్సార్ బీమా కింద గ్రామ సర్పంచ్ సందెపోగు జీవరత్నం చేతులమీదుగా అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి శివకళ్యాణ్‌సింగ్ తెలిపారు. వైఎస్సార్ బీమా కింద మరింత సాయం మంజూ రు కోసంతక్షణమే చర్యలు తీసుకుంటున్నట్లుపంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## ఆర్థిక సహాయం పంపిణీ

**చాగలమర్రి,మార్చి15,ప్రభాతవార్త:** స్థానిక ముత్యాలపాడు బస్టాండ్ వీధికి చెందిన పక్కీర్ల మస్తాన్ అతని సోదరి ఇమామ్‌బీలు ఇటీవల ప్రమాదవశాత్తూ కుందూ నదిలో మునిగి మృతి చెందడం జరిగింది. వీరి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద ప్రభుత్వ ఆర్థిక సహాయం రూ.10వేలు గ్రామ సర్పంచ్ తులశమ్మ,ఈవో నాగమణీలు శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. వైఎస్సార్ బీమా కింద మిగిలిన మొత్తం ప్రభుత్వం నుండి వస్తుందని ఇది తక్షణ ఆర్థిక సహాయమని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,నాయకులు ముల్లా ఖాదర్ బాషా,షేక్ షబ్బీర్,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**చాగలమర్రి,మార్చి15,ప్రభాతవార్త:** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలోని మల్లిఎ ముల గ్రామంలో నీటిఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా గ్రామంలోని చేతిపంపులను రిపేర్లు చేయించి పైపులు బిగించడం జరుగుతుందని సర్పంచ్ ఈదుల సరోజమ్మ కుమారుడు ఈదుల జ్యోతిశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రెండు,పెద్దమ్మ గుడి సమీపంలో ఒక బోరు,దర్గా వద్ద ఒక బోరును నాలుగు బోర్లను రిపేర్లు చేయించి నీటికి సరిపడ పైపులను అమర్చడం జరుగుతుందని తెలిపారు. ఆయన ఈ పనులను దగ్గర ఉండి చేయించడం జరిగింది. గ్రామంలో ఎప్పటికి నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ

**చాగలమర్రి,మార్చి15,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని బూత్ 21లో వినాయక్‌నగర్‌లో నివాసమున్న ఆవుల నరసింహులు,ఆవుల ప్రతాప్ రాయల్,ప్రవీణ్,విష్ణు, నరేష్,సమ్మద్,మహబూబ్ బాషా,విజయ్ వీరి కుటుంబాలతోపాటు మరికొని ్న కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ విజన్‌కు ఆకర్షితులై భూమా కుటుంబం మీద నమ్మకంతో పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. పార్టీలో వచ్చిన వారందరికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌బాషా,కొలిమి ఉసేన్ వలి,కొలిమి షరీఫ్,మండల కన్వీనర్ నరసింహారెడ్డి,జెట్టి నాగరాజు,సల్ల నాగరాజు,గుత్తి నరసింహులు,నరసింహ గౌడ్,అజీమ్,అనిఫ్,భాస్కర్‌రెడ్డి,రామకృష్ణ,రఫి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు

**బనగానపల్లె,మార్చి15,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఐ.స్వర్ణలతాదేవి ఆదేశాల మేరకు వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సును శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యక్తిత్వవికాస ట్రైనర్ సాయికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సందేశం ఇచ్చారు. యువత వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థి జీవితంలో లక్ష్యం,కృషితో చదివి జ్ఞానం సంపాదించాలని,జ్ఞానంతో లక్ష్యాలను సాధించాలన్నారు. తాను కూడా ఇంటర్ చదువుతున్నప్పుడు చదువులో రాణించలేకపోయానని అందుకే ఇంటర్ మూడు సంవత్సరాలు చదివనని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయిన తరువాత ఒక జాబ్ ఇంటర్వ్యూలో పాల్గొన్న తనకు పర్సనాలిటీ లేదని తిరస్కరించారని అదే కంపెనీ ఇప్పుడు ఇంటర్వ్యూ పర్యవేక్షణాధికారిగా పనిచేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత జీవితంలో చిన్న చిన్న మార్పులు పెద్ద ఫలితాలు ఇస్తాయని చక్కగా వివరించారు. ఉద్యోగాలు సాధించేందుకు,ఉన్నత చదవులకు వెళ్లేందుకు ఎక్కువ మార్కులు ఉండాల్సిన అవసరంలేదని నైపుణ్యాలు పెంచుకోని భవిష్యత్‌లో మంచిప్రతిభ కనబరిస్తే సరిపోతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని వారి ప్రోత్సాహంలో మీరు ధైర్యాన్ని నింపాలన్నారు. కళాశాల వ్యాయామ విభాగ అధ్యాపకురాలు విజయకుమారి మాట్లాడుతూ భవిష్యత్ నిర్వాహకుల కోసం వినూత్న ఆలోచనలను రూపొందించడం అనే వ్యక్తిత్వ వికాసం వంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల ఆలోచనలో మార్పులు చెంది మంచి లక్ష్యాలు సాధించేందుకు ఉపయోగడపతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాబునాథ్,సూర్యనారాయణరెడ్డి, బడేసాహెబ్,వసుంధర, ఉమామహేశ్వరరెడ్డి,రామకృష్ణ,రవికుమార్,కౌసల్య,రామన్న,నాగతిమ్మయ్య, నాగరాజు,సయ్యద్,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్

**ఆదోనిటౌన్, మార్చి15, ప్రభాతవార్త;** బసవేశ్వర కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులను అందించారు. ధణాపురంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సీ చదువుతున్న 55 మంది విద్యార్థులకు ఆదోని పట్టణంలో ఉన్న బసవేశ్వరకమిటీ వారు విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ఎస్ఎస్సీ పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్ తదితర వాటిని అందజేశశరు. విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలు బాగా రాసి ఉత్తమమైన మార్కులను సాధించాలన్నారు. అలాగే తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు బసవేశ్వర కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వరకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

**నంద్యాల విద్య, మార్చి 15, ప్రభాతవార్తః** మహిళా సంఘాలు జీవనోపాధి కొరకు ఆర్థికసాయాన్ని అందుకొని వారు ఆర్థికస్వాలంబన దిశలో పయనించేందుకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటు ఇస్తుందని మెప్మాసంస్థ అధికారి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముల్లాన్‌పేటలోని సుబాని అనే మహిళా సభ్యురాలితో చేపల యూనిట్‌ను ప్రారంభించారు. కుటుంబ ఆదాయం పెరడం మూలంగా వారి పిల్లలకు మంచి విద్యతో పాటు ఆరోగ్యవసతులు కూడ కల్పించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. పట్టణంలో 124 సమాఖ్య పరిధిలో ఒక్కొక్క జీవనోపాధి యూనిట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూనిట్ ఏర్పాటు కొరకు సమాఖ్య నుండి రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు తక్కువ వడ్డీకి ఆర్థికసాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘం సభ్యురాళ్లు పాల్గొన్నారు.

## బేటి బచావో, బేటి పడావోపై అవగాహన

**బేతంచెర్ల, మార్చి 15, ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత ్వం బాలికల విద్యను ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన బేటి బచావో, బేటిపడావో కార్యక్రమంపై మండల పరిధిలోని సీతారామాపురంలో అంగన్‌వాడీ సెంటర్-1, బలపాలపల్లె అంగన్‌వాడీ సెంటర్-2 నందు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పమ్మ, రాధమ్మలు అవగాహనలు కల్పించారు. ఈసందర్భంగా అయా గ్రామాల్లోని కిశోరబాలికలను, వారి తల్లిదండ్రులను సమావేశపరిచి కిశోరబాలికల వయసులో ఎదురయ్యే సమస్యలను వాటి నుండి రక్షించడం అలాగే బాలికలను చదివించడంపై అవగాహన కల్పించారు. మరియు గర్భవతులకు బాలింతలకు ఎలాంటి రక్షణ కల్పించాలి అన ్నవాటిపై పలు విష యాలను వివరించడం జరిగింది. బాలికల చదువే ప్రగతికి వెలుగని ప్రతి ఒక్కరు గుర్తించి బాలికలను చదివించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, శివలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, శోభా, రమణమ్మ పాల్గొన్నారు.

## వినియోగదారులు తమ హక్కులను వినియోగించుకోవాలి

**నంద్యాల విద్య, మార్చి 15, ప్రభాతవార్తః** వినియోగదారులు హక్కుల పరిరక్షణ చట్టాన్ని వినియోగించుకోవాలని కొన్న ప్రతిదానికి రసీదులు అవసరమని వాటి వలన సాధించవచ్చని రామకృష్ణ విదా ్యసంస్థల చైర్మన్, ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత ్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు హక్కుల ప్రాముఖ్యత గురించి వివరించారు. డైరెక్టరు హేమంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బయ్య, పర్యవేక్షణ కమిటీ నిర్వాహకులు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ వస్తువల సేవలు నాణ్యత, సామార్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కును కలిగివుండడమే వినియోగదారుల హక్కు అని పేర్కొన్నారు. హక్కుల పరిరక్షణ కోసం చట్టం రూపొందించారు. ప్రపంచ వినియోగదారుల దినోత ్సవాన్ని మార్చి 15న జరుపుకోవడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలోను వాణిజ్యవ్యాపారంలో సేవా సంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ఈచట్టం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఇంతియాజ్ అహమ్మద్, రత్నారెడ్డి, శ్రావణితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

**ఆదోనిటౌన్, మార్చి15, ప్రభాతవార్త;** ఐఎంఏ ఆదోని మరియు సాయి కృష్ణ కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో ప్రపంచ నీటి శుక్లాల వారోత్సవం సందర్భంగా శుక్రవారంస్థానిక జీవనజ్యోతి ఆశ్రమంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది వృద్ధులను పరీక్షించి తగిన సలహాలు, సూచనలు కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ కంటి ఆస్పత్రి ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ గోపీనాథ్, వృద్ధాశ్రమం నిర్వాహకులు ఫిలిప్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ నీటి శుక్లము అనే వ్యాధి తొందరగా కనుక్కొవడం కష్టంగా ఉందని, ఏమాత్రం కొద్దిగా కంటిలో నలతగా ఉన్నా కంటి డాక్టర్‌లను సంప్రదించి టోనో మీటర్ అనే పరికరంతో కంటి ఒత్తిడిని పరీక్ష చేసి నిర్ధారించడం జరుగుతుందన్నారు. మొదట్లోనే కనుక్కో గలిగితే మందుల ద్వారా లేదా ఆపరేషన్ ద్వారా నయం చేయవచ్చన్నారు. బాగా ముదిరిపోయిన తర్వాత నరాలు దెబ్బతిని కంటిచూపు పూర్తిగా పోయే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## డోన్ నుండి అత్యధిక మెజార్టీతో కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని గెలిపిద్దాం

– టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం యల్ల నాగయ్య

**బేతంచెర్ల,మార్చి15,ప్రభాతవార్త:** దేశ,రాష్ట్ర రాజకీయాల్లో నీతికి,నిజాయితీకి మారుపేరుగా ఉన్న కోట్ల కుటుంబం నుండి డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని ప్రజలు,టీడీపీ శ్రేణులకు టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం యల్ల నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామం నందు స్థానిక నాయకులతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మిని మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ అంశాలను వివరించారు. త్వరలో నీతికి,అవినీతికి మధ్య జరగబోయే పోరులో నిజాయితీకి మారుపేరైనా టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే రా ష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆయన కోరారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు బిజ్జం,జాకీరుల్లాబేగ్,గుడిసె మద్దిలేటి,శివనారాయణ,మదనగోపాల్, రాధాకృష్ణ,రామస్వామి,రామమద్దయ్య,వరాల నక ్క రాముడు,ఫయాజ్,శేఖర్,ఎంఎస్,స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో ప్రేమ, స్నేహం, సోదరభావం, దయ స్వర్గ ప్రాప్తికి సహకరిస్తాయి

**కర్నూలు విద్య, మార్చి 15, ప్రభాతవార్తః** పవిత్ర రంజాన్ మాసంలో ప్రేమ, స్నేహం, సోదరభావం, దయంతో కూడిన చర్యలు స్వర్గ ప్రాప్తికి సహకరిస్తాయని రోజా 124 సచివాలయ వాలంటీర్ మీసాల సుమలత తెలిపారు. నగరంలోని 48వ వార్డు రోజా వీధిలోని విశాఖపట్నం ఆర్డీఓ హుస్సేన్ సాహేబ్ ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను ఉపవాసం ఉన్న నిరుపేద మహిళలకు పంపిణి చేశారు. ఈసందర ్భంగా వాలంటరీ మీసాల సుమలత మాట్లాడుతూ విశాఖపట్నం ఆర్డీఓ హుస్సేన్ సాహేబ్ ప్రతి ఏడాది రంజాన్ నెలలో ఉపవాసం ఉన్న నిరుపేద ముస్లీం మహిళలకు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకరి పట్ల ఒకరు ప్రేమ, దయ ప్రదర్శించనంతవరకు నిజమైన విశ్వాసులు కాలేరని మహమ్మద్ ప్రవక్త తెలిపారు. తోటి వారికి ఆహారం అందించడం ప్రవక్త చెప్పిన సత్కార్యాలలో ఒకటని తెలిపారు. ఉపవాసం చేస్తున్న పొరుగువారిని బంధువులను,మిత్రులను ఇంటికి ఆహ్వానించి వారితో ఇఫ్తార్ పంచుకోవడానికి రంజాన్ మాసం నేర్పుతుందన్నారు.

## షేక్ చిన్న జాఫర్ మృతికి బీసీ రాజారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్,మార్చి15,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్ కాలనీకి చెందిన హోంగార్డు షేక్ దాదాబాషా తండ్రి షేక్ చిన్నజాఫర్(95) గురువారం రాత్రి అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శుక్రవారం ఉదయం వారి నివాసానికి చేరుకుని చిన్నజాఫర్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ రాజారెడ్డి వెంట పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,కార్పెంటర్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

## శాంతియుత ఎన్నికల కోసం ప్రతిఒక్కరు సహకరించాలి - సీఐ గోపినాథ్‌రెడ్డి

– కొలిమిగుండ్లలో పెద్దఎత్తున పోలీసుల కవాతు

**కొలిమిగుండ్ల,మార్చి15,ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లతోపాటు సమస్యాత్మక గ్రామాలైన పెట్నికోట,గొర్విమానుపల్లె,కొలిమిగుండ్ల,అంకిరెడ్డిపల్లె,చింతలాయిపల్లె గ్రామాల్లో పెద్దఎత్తున పోలీసు కవాతు నిర్వహించారు. బీఎస్ఎఫ్ పోలీసులతో కలిసి సీఐ గోపినాథ్‌రెడ్డి ఆయా గ్రామాల్లోని వీధుల్లో పోలీసు కవాతు చేపట్టారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి గొడవలు,ఘర్షణలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు సీఐ గోపినాథ్‌రెడ్డి పేర్కొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం..ఆదరించండి

**ప్యాపిలి మార్చి15(ప్రభాతవార్త):** నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని..రానున్న ఎన్నికలలో ప్రజలు ఆదరించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కోరారు. ప్యాపిలి మండలంలోని 50కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న టెర్మినల్ మార్కెట్ ్యార్డుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టెర్మినల్ మార్కెట్ యార్డును ఏడాదిన్నర కాలంలో పూర్తి చేసి ఉద్యానవన పంటలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ లక్ష్యమన్నారు. ముంబాయి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటి తరహాలో రాష్ట్రంలోనే మొట్టమొదటి భారీ మార్కెట్‌ను ప్యాపిలిలో నిర్మిస్తున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాల 45వేల హెక్టార్లలో, డోన్‌లో 27వేల ఎకరాలలో అరటి, మామిడి, బోప్పాయి, టమోట, ఉల్లి పంటను సాగు చేస్తున్నారని వివరించారు. రైతన్నలు తమ పంటలను గిట్టుబాటు ధరలకు అమ్ముకోవడం తోడ్పడు తుందని స్పష్టం చేశారు. దేశంలో అతిపెద్ద మార్కెట్‌గా తీర్దిదిద్దుతున్న మార్కెట్‌యార్డులో ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్నిసౌకర్యాలను కల్పిస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా పబ్లిక్ ప్రవేట్ భాగస్వామ్యంతో 31 ఎకరాలలోప్రాజెక్టును నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్యాపిలి పట్టణంలో రోడ్ల వెడల్పు సమయంలో తోలగించిన మహనీయుల విగ్రహాలను మంత్రి బుగ్గన పున: ప్రతిష్ఠించారు. ప్రజల కోసం తపించిన మహనీయుల మార్గాలలో నేటి తరాలు నడవాలని సూచించారు.

**సంచలనంగా మారిన కోట్ల విగ్రహ ఆవిష్కరణ:** ప్యాపిలి పట్టణంలోని రోడ్ల వెడల్పు వల్ల జాతీయ నాయకుల విగ్రహాలను తోలగించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి, రాజ్యాంగ నిర్మాత డాక్టరు బిఆర్.అంబేద్కర్ విగ్రహాల విగ్రహాలను అధికారులు తోలగించారు. కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహానికి ముసుగు వేసి ఆవిష్కరించకుండ నాటి అధికారులు, పాలకులు నిర్లక్ష్యం చేశారు. పలుమార్లు కోట్ల విగ్రహాన్ని ఆవిష ్కరణకు ఏర్పాటు చేయడం వాయిదా వేయడం అనవాయితీగా ఉండేది. కోట్ల విగ్రహ ఆవిష్కరణకు మోక్షం ఎప్పుడు వస్తుందోనని ప్యాపిలి ప్రజలు ఎదురు చూసేవారు. చివరకు ప్రజల ఎదురు చూపులకు మంత్రి బుగ్గన తెరవేశారు. కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహాన్ని శుక్రవారం మంత్రి బుగ్గన ఆవిష్కరించడం రాజకీయ సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటి చేస్తున్న కోట్ల సూర్యప్రకాశరెడ్డి తండ్రి అయిన కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహాన్ని రాజకీయ ప్రత్యర్థి బుగ్గన ఆవిష్కరించడం సంచలనంగా మారింది. తండ్రి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కోట్ల కుటుంబాన్ని ఆహ్వానించక పోవడం చర్చనీయాంశంగా మారింది. డోన్ నియోజకవర్గ

రాజకీయాలలో చక్రం తిప్పిన కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఆలస్యమైనప్పటికి నేడు రాజకీయ సంచలనాలకు నాందిగా నిలవడం శోచనీయం. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెరడ్డి, మీట్ చైర్మన్ శ్రీరాములు, మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, ఏపిఐఐసి డైరెక్టరు పుల్లారెడ్డి, బోరా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి రామచంద్రరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, గండికోట చిన్న రామాంజనుయులు, కమతం భాస్కరరెడ్డి, పెద్దపూజర్ల ఎర్రిస్వామి, బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడ్డి రఘునాథరెడ్డి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, షాషావలి, సోమశేఖం పాల్గొన్నారు.

# ఈనెల 17న గ్రూప్-1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

**నంద్యాల విద్య, మార్చి 15, ప్రభాతవార్త:** ఈనెల 17న అత్యంత ప్రాతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పకడ్బందిగా చేపట్టాలని జాయింట్ తాటిమాకుల రాహుల్‌కుమార్‌రెడ్డి అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన ్ఫరెన్స్‌హాల్‌లో గ్రూప్-1 పరీక్షలపై లైజన్ అఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. డిఆర్వో పద్మజ, ఏపీపీఎస్‌సి సెక్షన్ అఫీసర్లు శ్రీనివాసరావు, ప్రశాంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ ఏపీపీఎస్‌సి గ్రూప్-1 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్టు అబ్జెక్టివ్‌టైపు పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరగాలన్నారు. జిల్లాలో 3675 మంది పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. పరీక్షలను 17వ తేదిన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడా చిన్న తప్పు జరగకుండా పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. పరీక్షా కే ంద్రాల్లో వెలుతురు. తాగునీరు అమర్చుకోవాలని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని విద్యుత్ సరఫరా నిరంతరం ఉండాలని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అదేశించారు. ఇన్విజిలెటర్ రాంగ జంబ్లింగ్ జరగకుండా ముందుగానే సరిచేసుకోవాలన్నారు. పరీక్షలకు ఎలాంటి సెల్‌ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువుల అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాల్‌టిక్కెట్‌తో పాటు ప్రభుత్వం జారీచేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. అధికారులు పాల్గొన్నారు.

## రూ.1.15కోట్లతో రహదారి పనులు ప్రారంభం

**చాగలమర్రి,మార్చి15,ప్రభాతవార్త:** మండలంలోని మల్లివేముల నుండి కలుగొట్లపల్లె వరకు రూ.1.15కోట్లతో చేపట్టనున్న మొరుసు, కంకర రహదారి నిర్మాణానికి సర్పంచ్‌లు సరోజమ్మ,దస్తగిరిరెడ్డి, ఎంపిపి వీరభద్రుడు,జెడ్పీటీసీ లక్ష్మిదేవిలు శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారి లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు ఉండేవారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఉపాధిహామీ నిధులు కోటి రూపాయలు,రూ.15లక్షలు మండల పరిషత్ నిధులు మంజూరు చేయించడంతో ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఇన్‌చార్జ్ ఎంపిడివో రాజేంద్ర ప్రసాద్,ఏఈ కొండారెడ్డి,సర్పంచ్ గోవిందయ్య, ఉపసర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి,నాయకులు గణేష్‌రెడ్డి,జ్యోతిశ్వరరెడ్డి,మల్లారెడ్డి,దస్తగిరిరెడ్డి,స్వామిరెడ్డి,బాబుల్‌రెడ్డి,బ్రహ్మానందరెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి

--గ్రామాల అభివృద్ధే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

**వెల్దుర్తి,మార్చి15,ప్రభాతవార్త :** మండలంలోని మల్లెపల్లి గ్రామంలో శుక్రవారం అభివృద్ధి పనులను పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.గ్రామనాయకులు సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,అనంతరెడ్డిలు,వైకాపా కార్యకర్తలు ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామానికి చేరుకోగానే బాణసంచా కాల్చి,పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు.ఏఓ అక్బర్‌బాష,వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది,పంచాయతీరాజ్ అధికారులు ఎమ్మెల్యేకు పూలబోకెలు అందించి స్వాగతం పలికారు.గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన రూ.17.20లక్షలతో పూర్తయిన సిసి రోడ్లు,రూ.23.94లక్షలతో నిర్మించిన ఆర్‌బికె,రూ.20.84లక్షలతో విలేజ్ హెల్త్‌క్లీనిక్‌లను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,గ్రామసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,నాయకులు అనంతరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతుందన్నారు. ఇలాంటి సంక్షేమం కొనసాగాలన్న మరల జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు.మీ తోబుట్టువులాగా నన్ను మీ ఎమ్మెల్యేగా ఎలా ఆదరించారో మరల అదేవిధంగా ఆదరించి తనను గెలిపించాలని ఆమె కోరారు.మీ నారాయణరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజలతో మమేకమై సేవలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,గ్రామసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,నాయకులు అనంతరెడ్డి,మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష,ఆర్‌బికె సిబ్బంది,వైద్యసిబ్బంది,సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

**నంద్యాల, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధిః** భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను అనుసరించి ఎన్నికల సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీహాల్‌లో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై సెక్టోరల్ అధికారులు, బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు సెక్టోరల్ అధికారులతోల సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా జేసి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నింధనల ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్లలో ఎక్కడైనా లోపాలుంటే సరిచేయాలని అదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. ఎఫ్ఎస్టి, ఎంసిసి, కంట్రోల్ రూమ్ సిబ ్బంది, మరియు బిఎల్ఓలు చేపట్టాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఓటర్లను గుర్తించడంతో పాటు ఓటర్ స్లిప్‌లను ఇంటింటికి పంపిణి చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై సెక్టోరల్ అధికారులను సమన్వయం చేసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకోవాలని జేసి సూచించారు. ఈకార్యక్రమంలో ఈఆర్ఓ, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, నంద్యాల ఆర్వో పరిధిలోని మండలాల అధికారులు ఎఫ్ఎస్టి, ఎంసిసి, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిని విచ్ఛినము చేయడానికి వైసిపి ఎత్తులు?

**: వైసిపి ట్రాప్‌లో బిజేపి అసెంబ్లీ అభ్యర్థులు?**
**: బిజేపి సీట్ల కేటాయింపులో బాబు మార్కు అంటూ మెలిక**
**: పురందేశ్వరీ ప్రమేయం లేకుండా సీట్టు కేటాయింపటా?**
**: కేంద్రనాయకత్వనకు పిర్యాదు?**
**: 10కాదు 13 కోసం రాష్ట్ర అధ్యక్షురాలు పట్టుని ప్రచారము?**

**నంద్యాల, మార్చి 15,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికలు కోడ్ ఇక 20 గంటల్లో వెలువడనున్న నేపద్యములో రాష్ట్రంలో రాజకీయాలు చాలా వేడి ఎక్కాయి. ఎవరు ఏ పార్టి తీర్థము పుచ్చుకుంటారో తెలియని అయోమయ పరిస్థితులు నెల కొని ఉండగా మూడుపార్టి కలిస్తే తనకు ముప్పు తప్పదని దానిని ఎలాగైన విచ్ఛిన్నము చేయాలని వైసిపి పార్టి అలోచిస్తున్నదనే అరోపనలు ఉన్నాయి. పొత్తును చిత్తు చేయడానికి బిజేపి అభ్యర్థులను తన ట్రాప్‌లోకి పడవేస్తున్నదని తెలుగు దేశం నాయకులు అంటున్నారు.పొత్తులో బాగంగా డిల్లీ పెద్దలు శాసన సభ స్థానాలను రాష్ట్ర పార్టికి అప్పగించారు. దీనితో ఇక్కడ గత రెండు రోజుల క్రితము బాబు ఇంట్లో చర్చలు జరిపారు.సీట్ల కేటాయింపులో రాష్ట్ర అధ్యక్షురాలు ప్రమేయం లేకుండానే కేంద్ర పెద్దలను ఒప్పించి బిజేపి సీట్లను కూడ బాబే కేటాయిస్తున్నారని మెలిక పెట్టుతున్నారు. బాబు ఇంట్లో రెండు రోజులు చర్చలు కేంద్రానికి సంబందించిన గజేంద్రసింగ్‌షేకావత్ బిజేపి జాతీయ ఉపాధ్యాక్షులు బై.జయంత్‌పాండాలు సమక్షంలో చర్చ ముగించి వేశారని ఇందులో రాష్ట్ర అధ్యక్షురాలు ఎక్కడ పాల్గొనలేదని వాదనలు ఉన్నాయి. అయితే ఇటీవల విజయవాడలో ఒక హోటల్‌ల్లో రాష్ట్ర బిజేపి నాయకత్వం సమావేషము నిర్వహించారని తెలుస్తోంది. ఇందులో చంద్రబాబు బిజేపి సీట్లల్లో జోక్యము చేసుకోవడము దానిని బిజేపి నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకనొక సమయంలో అందరు రాజీనామాకు కూడ సిద్దపడినట్లు సమాచారము దీనికి తోడు ఓటమి చెందే సీట్లను బిజేపి నెత్తిన వేస్తున్నారనే రాష్ట్ర బిజేపి నాయకులు అంటున్నారనే వాదనలు ఉన్నాయి.బాబు జోక్యమునకు కారణాలు కూడా ఉన్నాయంటున్నారు. అందులో దర్మవరముమాజీ ఎమ్మెయల్ సూరి గతంలో బిజేపిపార్టిలో ఉన్నారు. ప్రస్తుతత ఉ అయన బిజేపిని వీడి తెలుగు దేశంలోజతకట్టారు.ఈ సీటును బిజేపి తరపున సూరి కి ఇవ్వాలని చంబ్రాబునాయుడు ప్రతిపాదించినట్లు సమాచారముఅలాగే విజయవాడ వెస్టు నాడు బిజేపి అడగలేదని దానిని బిజేపికి ఇచ్చేందుకు బాబు యత్నము చేస్తున్నాడని బిజేపి నాయకులు అరోపిస్తున్నారు. అలాగే ప్రొద్దుటూరు సియం రమేష్‌కు ఇవ్వకుండా అతనిని అనకాపల్లికి పంపించే ప్రయత్నము చేస్తున్నాడని వాదన. అక్కడి సత్యకుమారును పక్క్న పెట్టి సియం రమేష్‌కు ఇచ్చేందుకు పావులు కదువు తున్నాడని అంటున్నారు. అలాగే బద్వేల్ నుండి బిజేపికి దరఖాస్తు బాబు చేయించాడని అంటున్నారు. రాష్ట్రంలో బిజేపిని చంద్రబాబునాయుడు ఎదగనియ్యడము లేదని పురందేశ్వరి వద్ద బిజేపి నాయకులు వాపోయినట్టు సమాచారము.అలాగే కేంద్ర హోంమంత్రి సమక్షంలో 10అసెంబ్లీ 6యంపి స్థానాలకు ఒప్పందము కుదిరితే నేడు 13 స్థానాలకు పట్టు అంటు ప్రచారము చేయిస్తున్నారు.దీనిని బట్టి చూస్తు కూటిమిని చిన్నాబిన్నము చేయడానికి వైసిపి ఎత్తుగడ వేసిందని అందులో పడవద్దని తెలుగు దేశం నేతలు సూచిస్తున్నారు.

## చెప్పింది చేయడమే సిఎం జగన్ నైజం

**బేతంచెర్ల, మార్చి 15, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పింది వందశాతమైతే చేసింది 150 శాతమని చెప్పింది చేయడమే ముఖ్యమంత్రి నైజమని తన కుటుంబ ఎలాంటి సౌకర్యాలు పొందుతున్నారో వాటన్నింటిని అందరికి అందుబాటులోకి తేవడమే ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నైజమని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుగ్గన ఆర్జున అమర్నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక షిర్డిసాయిబాబా కళ్యాణమండపం నందు జరిగిన నాల్గవ విడత జగనన్న చేయూత కార్యక్రమానికి బుగ్గన ఆర్జున అమర్నాథ్‌రెడ్డి ముఖ్యఅతిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు మాటలు చెప్పడం తప్ప చేసిన వారు లేరని అయితే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 100 శాతం హామిలు ఇస్తే 150 శాతం వాటిని నేరవేర్చారన్నారు. పట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు అనేక రకాల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అమ్మఒడి, విద్యదీవెన, వసతిదీవెన వంటి కార్యక్రమాలతో ఉన్నత చదువులు అభ్యసించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అలాగే కుటుంబంలో కీలకపాత్ర వహించే మహిళల కోసం సున్నావడ్డీ రుణాలు, చేదోడు, చేయూత వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈబిసి నేస్తం, వృద్ధులకు పెన్షన్ కానుక అందించడం జరిగిందన్నారు. పెరుగుతున్న కుటుంబాల కోసం గృహవసతులు జగనన్న కాలనీల ద్వారా కల్పించడం జరిగిందన్నారు. ఇలా చెప్పిన వాటి కంటే చేసినవే అధికంకా ఉన్నాయన్నారు. చేయూత కింద మండలంలోని 4848 మంది మహిళలకు నాలుగు విడతల ద్వారా రూ.36.32 కోట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నాల్గవ విడత కింద రూ.9.08 కోట్లు అందజేయడం జరుగుతుందన్నారు.ఇక ఆర్థిమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తన కుటుంబ సభ్యులైన పిల్లలమైన మేం ఏ రోడ్లపై తిరుగుతామో అందరు పిల్లలు కూడ అదేరోడ్లపై తిరిగేలా అలాగే మేం ఏ స్థాయి విద్య పొందుతున్నామో అలాంటి విద్యను అందించేలా రోడ్లను, విద్యా వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో డోన్‌లో వందపడకల వైద్యశాల, బేతంచెర్లలో సిహెచ్‌సి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక నా వయసు నుండే ప్రజాసేవకు అంకితమైన బుగ్గన బేతంచెర్లకు సాగునీరు అందించేందుకు ఎన్నో రకాలుగా కృషిచేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే రూ.351 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి స్వచ్ఛమైన తాగునీటిని మండలంతో పాటు నియోజకవర్గానికి అందించడం జరుగుతుందన్నారు. ఇలా మీకోసం దాదాపు 18 గంటల పాటు కష్టపడుతున్న నాయకులను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు అంతకు ముందు ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిలు మాట్లాడుతూ కనీవిని ఎరగని రితిలో మూడు సంవత ్సరాల కాలంలోని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన బుగ్గన రాజేంద్రనాద్‌ను వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి 2029తో ప్రత్యర్థిగా నిలబడేందుకు కూడ ఏవరు ముందుకు రాని విధంగా విజయాన్ని కట్టబెట్టాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఏపీఎం రామాజంనేయులు అధ్వర ్యంలో మహిళలకు చేయూత చెక్కును అందజేశారు. మహిళలు తమకందించిన సంక్షేమపథకాలకు కృతజ్ఞతగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో జడ్పీటిసి శివలక్ష్మి, వక్ఫ్‌బోర్డు మెంబరు మున్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టరు మురళీ కృష్ణ, గూని నాగరాజు, మెప్మా సిసి శ్రీదేవి, సురేంద్రనాథ్‌రెడ్డి, సూరిబాబు, నాగరాజు,ఎంపిడిఓ రవిప్రసాద్, దస్తగిరిబాబు. అధిక సంఖ్యలో మహిళలు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తండ్రికోసం అలుపెరగని కూతురు ప్రచారం

**డోన్, మార్చి 15, ప్రభాతవార్త :** ఆమె గత వారంరోజులుగా అలుపెరగని ప్రచారాన్ని తన భుజస్క ందాలపై పెట్టుకున్నారు. ఎక్కడకూడా విశ్రాంతినికూడా తీసుకోకుండా దాదాపు ఒక రోజుల్లో రాత్రిపగళ్లు 16గంటలపాటు విస్తృతమైన ప్రచారాన్ని తన భుజానమోసుకుని అలుపెరగకుండా ప్రచారాన్ని చేపడుతున్నారు. అదేదో ఆమె ఎన్నికల్లో నిలబడి తన విజయాన్ని కాంక్షించి అంత కష్టాన్ని కొనసాగించడంలేదు. తన తండ్రి విజయం కోసం కూతురు పడుతున్న అహోరాత్రుల కష్టమది. ఆమెయే కోట్ల నివేదితా రెడ్డి, దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మనుమరాలు, ప్రస్తుత డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పెద్దకూతురు అయినటువంటి కోట్ల నివేదితరెడ్డి డోన్ పట్టణంలో ఈనెల ప్రారంభంనుంచి చేపట్టిన ఇంటింటి ప్రచార తీరిది. ఇప్పటికే దాదాపు పట్టణంలోని పావుబాగాన్ని తన పాదయాత్రతో పూర్తిచేసింది. టిడిపి కరపత్రాన్ని ప్రతి ఇంటికివెళ్లి అందిస్తూ ఎక్కడాకూడా అలసి సొలసి పోకుండా ప్రతి ఇంటివద్ద ఓటర్లు చెప్పే కష్టాలను వింటూ వాటి పరిష్కారానికి కృషిచేస్తానని ఓ వైపు హామీ ఇస్తూ మరో వైపు తన తల్లి కోట్ల సుజాతమ్మ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ తన కుటుంబ నేపథ్యాన్ని అందరికీ అర్తమయ్యేలా వివరించి చెప్తూ తాను ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతుంది. ఎవరు తన వెంట ఉన్నా...లేకున్నా లెక్కచేయక రోజూ ఉదయం 7 అయ్యిందంటే చాలు ఏదో ఒక వీదిలో ప్రచారాన్ని ప్రారంభించడం రాత్రి 10 అయి నప్పటికి ఇంకా ఇంటింటి ప్రచారాన్నే కొనసాగిస్తూ అందరిచేత 'ఔరా ఆడపి ల్ల...నాన్నకోసం' అందరిచేత అన్పించేలా తన ప్రచారతీరును ఎన్నుకుంది. శుక్రవారం పట్టణంలోని శ్రీరామనగర్‌లో చేపట్టారు. కార్యక్రమంలో ఈమెవెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికె ఫణిరాజ్, మర్రి రమణ, ఓంప్రకాష్, ఎరుకలిచెర్వు శివ, తోటా మనోహర్, అజీష్, రవి, మర్రి మని, గేట్ రాజు, బాష్యం శ్రీధర్‌ల తోపాటు చాటకొండ రజిని, చిట్యాల సుజాత, బిజెపి నాయకులు మహరాజ్, జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి, బుక్‌స్టాల్ మల్లి, పాల్గొన్నారు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి15,ప్రభాతవార్త :** లోక కలా ్యణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## కొలిమిగుండ్లలో కొనసాగుతున్న వలసలు

**– మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు**

**కొలిమిగుండ్ల,మార్చి15,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి.తాజాగా శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయునిపేట,తోళ్లమడుగు గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సా ర్‌సీపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన శేషఫణిశెట్టి,హరిబాబు శెట్టి,చిన్నపాపోడు,మహమ్మద్,శీలర్,గంధం కిట్టు తదితర 50కుటుంబాలకు చెందిన వైఎస్సా ర్‌సీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.అదే విధంగా తోళ్లమడుగు గ్రామానికి చెందిన శ్రీనివాసులు,పెద్దరాజు,బాలసుంకన్న,శాంతయ్య,సుందరయ్య,సురేష్ తదితరులతోపాటు 25 కుటుంబాల వారు మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో టీడీపీ కండువాకప్పుకున్నారు.వీరందరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బీసీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.బనగానపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పెద్దఎత్తున స్పందన లభిస్తుందని వచ్చే ఎన్నికల్లో బనగానపల్లె నవాబుల కోట పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే బీసీ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నేత ఐ.వి.పక్కీరారెడ్డి,చింతలాయిపల్లె గ్రామానికి చెందిన అంబటి జయలక్ష్మిరెడ్డి,పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.సి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ

**గూడూరు,మార్చి 15, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయితీలో రూ.70లక్షలతో సి.సి రోడ్ల నిర్మాణాలకు శుక్రవారం నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు భూమి పూజ చేశ